క్లుప్తంగా

తలంబ్రాల బియ్యం సిద్ధం



జగన్నాథపురంలో శోభాయాత్రగా 5 టన్నుల తలంబ్రాల బియ్యాన్ని భద్రాచలం తీసుకువెళుతున్న భక్తులు

నల్లజర్ల: శ్రీరామనామస్మరణతో ఎంతో పవిత్రంగా సేకరించిన 5 టన్నుల తలంబ్రాల బియ్యాన్ని శనివారం శోభాయాత్రగా భక్తులు జంగారెడ్డిగూడెంలోని శ్రీరామ ఆధ్యాత్మిక సేవాసమితి ద్వారా భద్రాచలం దేవస్థానానికి అందజేశారు. ఈ ఏడాది నుంచి రాష్ట్రంతో పాటు దేశంలోని అన్ని ప్రాంతాలకు కల్యాణ తలంబ్రాలను అందిస్తామని వారన్నారు. నల్లజర్ల మండలం పరసర గ్రామాల్లో సేకరించిన 5 టన్నుల తలంబ్రాల బియ్యాన్ని జగన్నాథపురం రామాలయంలో సీతారామ భజన మండలి ఆధ్వర్యంలో సిద్ధం చేశారు. ధార్మిక మండలి, సమరసత సేవా సమితి సభ్యులు పాతూరి పాపారావు, సవలం రామ కృష్ణ, బిక్కిన శ్రీనివాసరావు, కొత్తపల్లి నాగేశ్వరావు పాల్గొన్నారు.

నేడు బ్రాహ్మణ సదస్సు

ఉండ్రాజవరం: జిల్లా బ్రాహ్మణ మిత్ర సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రాజమండ్రిలో నిర్వహించనున్న బ్రాహ్మణ సదస్సును విజయవంతం చేయాలని సంఘ మండల అధ్యక్షుడు జోసుల సుబ్రహ్మణ్యం, ప్రధాన కార్యదర్శి ఆకెళ్ల శ్రీనివాసరావు శనివారం కోరారు. ఈ ఎన్నికల సమయంలో జిల్లా బ్రాహ్మణ సమాజ అవసరాల కోసం ఈ సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. రాజకీయ, సామాజిక పరమైన అంశాలపై సదస్సులో చర్చిస్తారన్నారు. ఈ సదస్సులో నిడదవోలు నియోజకవర్గంలోని బ్రాహ్మణ సోదర, సోదరిమణులంతా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

డ్రైనేజీ పనుల పరిశీలన

నల్లజర్ల: మండలంలోని సుభద్రపాలెంలో మండల పరిషత్ నిధులు రూ.9లక్షలతో నిర్మించిన డ్రైనేజీ పనులను ఎంపీడీఓ నరేష్‌కుమార్ శనివారం పరిశీలించారు. ఆయనతో పాటు గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ అజయ్ బాబు ఉన్నారు. అనంతరం పోతవరం పరిసర గ్రామాల్లో మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ అమలును పరిశీలించారు. సచివాలయ సిబ్బందితో సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు.

చలివేంద్రం ఏర్పాటు

గోపాలపురం: హెల్పింగ్ హ్యాండ్స్, దొండపూడి వర్తక సంఘం ఆధ్వర్యంలో శనివారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పదేళ్లుగా వేసవి దాహార్తిని తీర్చడానికి ప్రజలకు వాహనదారులకు, పాదచారులకు చలివేంద్రం ద్వారా మంచినీరు, మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు అధ్యక్షుడు అన్నె వెంకట్రావు తెలిపారు. హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు మారాజు రాజేష్, వర్తక సంఘం సభ్యులు పోతిరెడ్డి నాగరాజు, ముత్యాల రాయుడు,షేక్ మస్తాన్‌వలీ, పిల్లి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

దేవరపల్లి: సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ వెలువడడంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారుల బృందం ముమ్మరంగా వాహనాలను తనిఖీలు నిర్వహిస్తున్నారు. దేవరపల్లి మండలంలోని యర్నగూడెం, సూర్యనారాయణపురం టోల్ ప్లాజా, దేవరపల్లి డైమండ్ జంక్షన్, చిన్నాయగూడెంలో వాహన తనిఖీలు నిర్వహించారు. పోలీస్ కానిస్టేబుల్ ఆర్. వెంకటరమణ, టీమ్ హెడ్ ఎన్. రవికిషోర్, ఫొటోగ్రాఫర్ కళ్యాణ్ తనిఖీల్లో పాల్గొన్నారు.

క్షయ వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక పోషణ పథకం

కొవ్వూరు: క్షయ వ్యాధిగ్రస్తులకు ఆరు నెలల చికిత్స కాలంలో నిక్షయ్ పోషణ యోజన పథకం ద్వారా ప్రతి రోగికి నెలకి రూ.500 చొప్పున ఆరునెలలు పాటు అందించనున్నట్లు కొవ్వూరు ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి సూపరిండెంటెండ్ కె.సాయి కిరణ్ పేర్కొన్నారు. ఈ సొమ్ము రోగికి పౌష్టికాహారం అందించడం కోసం ఇస్తున్నారని అన్నారు. ఈనెల 24న ఆదివారం ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం నిర్వహించనున్నట్టు తెలిపారు. వైద్య సిబ్బందితో కలిసి శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.

జర్నలిస్టుల భద్రతకు ప్రత్యేక చట్టం తేవాలి

కొవ్వూరు: జర్నలిస్టులు, మీడియా సంస్థలపై దాడుల నియంత్రణకు జాతీయస్థాయిలో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని ఏపీయూడబ్ల్యూజే మాజీ రాష్ట్ర అధ్యక్షుడు దుసనపూడి సోమసుందరం డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కోర్కెల దినోత్సవం సందర్భంగా కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట శనివారం ఏపీయూడబ్ల్యూజే పిలుపు మేరకు స్థానిక ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులతో కలిసి ధర్నా నిర్వహించారు. అనంతరం సబ్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవకి సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

నిబంధనలు పాటించాలి

గోపాలపురం: డీలర్లు ఎన్నికల నియమావళి పాటించాలని తహసీల్దార్ డి వనజాక్షి అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శనివారం మండలంలోని డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మోడల్ కోడ్ ఆఫ్ కాంటాక్ట్ తప్పనిసరిగా పాటించాలన్నారు. సివిల్ సప్లయీస్ డీటీ టి దివాకర్, డీటీ కె. కృష్ణ, డీలర్లు పాల్గొన్నారు.

సంక్షేమాభివృద్ధి పాలనకు మద్దతునివ్వాలి



మలకపల్లిలో ప్రజా ఆశీర్వాద యాత్రలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకటరావు



నిడదవోలు 10వ వార్డులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ, పార్టీ శ్రేణులు

తాళ్లపూడి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన సంక్షేమాభివృద్ధి పాలనకు ప్రజలు మద్దతునివ్వాలని కొవ్వూరు వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకటరావు అన్నారు. మండలంలోని మలకపల్లిలో శనివారం రెండవ రోజు వైఎస్సార్ సీపీ నాయకులు కుంటముక్కల కేశవ నారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి తలారి వెంకటరావు ప్రజా ఆశీర్వాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తలారి వెంకటరావు మాట్లాడుతూ అన్ని వర్గాలకు మేలు చేసిన వైఎస్సార్ సీపీని రాబోయే ఎన్నికలలో మళ్లీ గెలిపించాలని కోరారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఘన విజయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జొన్నకూటి పోశిరాజు, జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ పోశిన శ్రీలేఖ, మండల కన్వీనర్ కాకర్ల వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు కుంటముక్కల కేశవ నారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ వల్లభశెట్టి శ్రీనివాస్, నాయకులు నామా ప్రకాశం, పిట్టా శ్రీనివాస్, ముళ్లపూడి కాశి, గెడ్డం సూర్యారావు, సిద్రా గంగారావు, మండిగ గిరి, గన్నిన రత్నాజీ, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి వైఎస్సార్ సీపీతోనే సాధ్యం

నిడదవోలు: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి రాబోయే ఎన్నికల్లో ప్రజలు ఓటెయ్యాలని మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ కోరారు. పట్టణంలో 10వ వార్డులో పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఆయన పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ఐదేళ్లలో అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించారు. పట్టణంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, పార్టీని మళ్లీ విజయపథాన నడిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు పొందిన ప్రతి కుటుంబం పార్టీ విజయానికి తమ అమూల్యమైన రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తులకు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి జి. శ్రీనివాసనాయుడు, పార్టీ ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగుల వెంకటలక్ష్మి, పార్టీ పట్టణ అధ్యక్షుడు ముంగటి కృపానందం, కౌన్సిలర్లు ఆరుగొల్లు వెంకటేశ్వరరావు, గోపిరెడ్డి శ్రీనివాస్, బిర్రె పార్వతి, ఉసురుమర్తి జాన్‌బాబు, దాకే అనిల్‌కుమార్, మానుపాటి లక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు మద్దిపాటి ఫణీంద్ర, గంగుల గోపి యాదవ్, గుర్రం జేమ్స్, అడపా ఏడుకొండలు, ఆలమూరి రాజశేఖర్, మారే సుకుమార్, తోలేటి కోటేశ్వరరావు, విపర్తి కిషోర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీలో చేరిక



టీడీపీ నాయకుడు కృష్ణంరాజును వైఎస్సార్ సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌నాయుడు

నిడదవోలు రూరల్: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకాలతో పాటు నిడదవోలు నియోజకవర్గంలో ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధికి ఆకర్షితులై పెండ్యాల గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు సంబూరి కృష్ణరాజు శనివారం వైఎస్సార్ సీపీలో చేరారు. కృష్ణంరాజుకు ఎమ్మెల్యే జి.శ్రీనివాస్‌నాయుడు వైఎస్సార్ సీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు కొయ్యే సూరిబాబు, పార్టీ గ్రామ అధ్యక్షుడు ఉప్పులూరి రామకృష్ణ, సర్పంచ్ కారింకి అన్నవరం, సొసైటీ అధ్యక్షుడు చేకూరి చంద్రరాజు, స్థానిక పేరిచర్ల నాగరాజు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకులకు హోం మంత్రి వనిత పరామర్శ



దుద్దుకూరులో ముళ్లపూడి దుర్గారావును పరామర్శిస్తున్న హోం మంత్రి తానేటి వనిత

దేవరపల్లి: దేవరపల్లి మండలంలోని దుద్దుకూరు, గౌరీపట్నం గ్రామాల్లో వైఎస్సార్ సీపీ నాయకులను రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి తానేటి వనిత శనివారం సాయంత్రం పరామర్శించారు. దుద్దుకూరులో పార్టీ నాయకుడు ముళ్లపూడి దుర్గారావు తల్లి ఇటీవల మృతి చెందారు. దుర్గారావును, కుటుంబ సభ్యులను మంత్రి వనిత పరామర్శించారు. గౌరీపట్నం సొసైటీ అధ్యక్షుడు గుత్తికొండ అచ్యుతరావు తల్లి వెంకయమ్మ ఇటీవల మృతి చెందగా అచ్యుతరావును, ఆయన కుటుంబ సభ్యులను మంత్రి వనిత పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గన్నమని జనార్ధనరావు, ఎంపీపీ కేవీకే దుర్గారావు, పార్టీ మండల అధ్యక్షులు కూచిపూడి సతీష్, మండల గ్రామ సచివాలయాల కన్వీనర్ కుసులూరి వెంకట సతీష్, దుద్దుకూరు సొసైటీ అధ్యక్షుడు కాండ్రు రామకృష్ణ, పలువురు నాయకులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల సందర్శన

ఉండ్రాజవరం: తణుకు శ్రీచిట్టూరి ఇంద్రయ్య ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మండలంలో చివటం గ్రామంలో శనివారం విద్యార్థులు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి ప్రజలకు అంటువ్యాధుల నివారణ మార్గాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి.అనిల్‌కుమార్, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ ఆర్‌కే ఫణిధర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి విష్ణువర్ధన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రత్యేక ఆరాధనకు ఏర్పాట్లు

నేడు మట్టలాదివారం



నిడదవోలులో మట్టలతో ఊరేగుతున్న క్రైస్తవులు (ఫైల్ ఫొటో)

నిడదవోలు: క్రైస్తవుల ఆధ్యాత్మిక జీవితాన్ని ప్రభావితం చేసే శ్రమ దినాలను విశ్వాసులు ఎంతో భక్తి శ్రద్ధలతో చేపడతారు. ఈ సమయంలో క్రైస్తవులు నిర్వహించే మట్టలాదివారం (పామ్ సండే) ఆదివారం నిర్వహించనున్నారు. మట్టలాదివారం ఎంతో ప్రాముఖ్యమైన, పవిత్రమైనదిగా క్రైస్తవులు భావిస్తారు. ఏసు క్రీస్తు జెరుషలేములోనికి ప్రవేశించిన సందర్భంలో ప్రజలందరూ ఆయనను ఎంతో ఘనంగా స్వాగతించారు. ఆయన వచ్చే మార్గం వెంబడి తమ బట్టలు, చెట్ల కొమ్మలను పరిచారు. దావీదు కుమారునికి జయం..జయం, హోసన్న అని జయజయ ధ్వానాలు పలికారు. ఇంత ఘనంగా స్వాగతించిన ప్రజలే నాలుగు రోజుల అనంతరం ఆయనను శిలువకు అప్పగించారు. ఆనాటి ఘటనకు చిహ్నంగా క్రైస్తవులు వీధుల్లో పూలతో అలంకరించిన మట్టలతో మట్టలాదివారం ఊరుగింపు నిర్వహిస్తారు. క్రైస్తవ విశ్వాసులు దావీదు కుమారునికి జయం, జయం హోసన్నా అంటూ నినాదాలు చేస్తారు. క్రైస్తవ ప్రార్ధనా మందిరాల్లో ఆయా సంఘ కాపరుల ఆధ్వర్యంలో ప్రత్యేక ఆరాధన నిర్వహిస్తారు. పట్టణంలో క్రైస్తవుల ప్రార్ధనా మందిరాల్లో మట్టలకు ప్రత్యేక పూల అలంకరణ పూర్తి చేసారు. చర్చిలలో ఆదివారం ఉదయం ఆరాధన అనంతరం క్రైస్తవులు ఊరేగింపు నిర్వహించనున్నారు.

అన్ని వర్గాల ప్రజలకు పథకాల లబ్ధి

వైఎస్సార్ వీరాభిమాని ఇంటింటి ప్రచారం



వృద్ధ దంపతులకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న కొరటాని రాంబాబు

నల్లజర్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో ఐదేళ్లలో చేసిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాలను గుర్తించి రాబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి తానేటి వనిత, ఎంపీ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైఎస్సార్ వీరాభిమాని కొరటాని రాంబాబు (లైటింగ్ పండు) ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అనంతపల్లికి చెందిన పంచాయతీ పాలకవర్గ సభ్యుడు కొరటాని రాంబాబు(లైటింగ్ పండు) వైఎస్సార్ వీరాభిమాని. శనివారం ఆయన స్వగ్రామం అనంతపల్లిలో తన తోటి కార్యకర్తలతో కలిసి శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రజలను కలిసి ప్రభుత్వం అందించిన సంక్షేమాన్ని వివరించారు. రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం వచ్చాక విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చిన అంశాన్ని వివరించారు. అన్నివర్గాల ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించారని వివరించారు. ఆయనతో పాటు పలువురు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను అడ్డుకోవడం తగదు



వేగేశ్వరపురంలో సమావేశమైన సర్పంచ్, రైతులు

తాళ్లపూడి: టీడీపీ నాయకులు గ్రామంలో అభివృద్ధి పనులకు ఆటంకం కల్పించడం, దేవాలయాల నిర్మాణాలను అడ్డుకోవడం తగదని సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు అన్నారు. వేగేశ్వరపురంలో శనివారం రైతులు, గ్రామస్తులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు ఆలయాల నిర్మాణాలకు, రహదారుల అభివృద్ధి పనులకు ఆటంకాలు కల్పించటంతోపాటు, గ్రామంలో రూ.10 లక్షల అభివృద్ధి పనులకు ఎన్నికల పేరుతో అడ్డంకి కల్పిస్తున్నారని అన్నారు. ధనమ్మ తల్లి పుంత రోడ్డు పనులు, గ్రామంలో రోడ్డు, గట్టు కింద ఆంజనేయ స్వామి ఆలయం పనులకు ఆటంకం కలిగించారని అన్నారు. వేగేశ్వరపురం ఎత్తిపోతల పథకంపై కూడా రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. రైతులు పలు అంశాలను సర్పంచ్ వద్ద ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రైతులు శూలా పోశియ్య, పోతురెడ్డి గన్ని రాజు, నాగన్న, పోతిరెడ్డి విష్ణురావు, తైలం ప్రసాద్, ఎం నాగేశ్వరరావు, శీర్ల నాగు, అప్పన వీరపండు, పెద్దిశెట్టి కిట్టయ్య, పెద్దిశెట్టి తాతారావు, తైలం వెంకటేస్వరరావు పాల్గొన్నారు.

రెస్టారెంట్‌లో గ్యాస్ సిలిండర్ల స్వాధీనం



కొండగూడెం వద్ద రెస్టారెంట్‌లో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను స్వాధీనం చేసుకున్న అధికారులు

దేవరపల్లి: డొమెస్టిక్ (గృహ) గ్యాస్ సిలిండర్ల వినియోగంలో అక్రమాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి కె.ఎస్.ఎస్.వి. సుబ్బారెడ్డి తెలిపారు. దేవరపల్లి మండలం గౌరీపట్నం శివారు కొండగూడెం వద్ద హైవేపై గల రెస్టారెంట్‌లో శనివారం రీజనల్ విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారెడ్డి మాట్లాడుతూ కొండగూడెంలోని హైవేపై గల రెస్టారెంట్‌లో డొమెస్టిక్ వంట గ్యాస్ సిలిండర్లను వాణిజ్య ప్రయోజనాలకు ఉపయోగిస్తున్నట్టు సమాచారం రావడంతో తనిఖీ చేశామని ఆయన తెలిపారు. రెస్టారెంట్‌లో ఐదు డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లు గుర్తించినట్టు ఆయన తెలిపారు. రెస్టారెంట్

గ్రంథాలయంలో ఆకస్మిక తనిఖీ

చాగల్లు: చాగల్లు శాఖా గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం శేఖర్‌బాబు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలోని వివిధ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి చాగల్లు శాఖా గ్రంథాలయం పరిధిలో నెలటూరులో పుస్తక పంపిణీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి గద్దే శ్రీనివాసరావు ఉన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల నియామకం



సుంకర సత్యనారాయణ - కొవ్వూరు



చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు- చాగల్లు



కాకర్ల వెంకటేశ్వరరావు- తాళ్లపూడి



రుత్తల భాస్కరరావు- కొవ్వూరు పట్టణం



కూచిపూడి వీర వెంకట సతీష్- దేవరపల్లి



పోతిరెడ్డి నాగరాజు - గోపాలపురం



గగ్గర జలచంద్ర శ్రీనివాస్- నల్లజర్ల



ప్రతాపనేని శ్రీనివాస్ - ద్వారకాతిరుమల

కొవ్వూరు: వైఎస్సార్ సీపీ మండల, పట్టణ కమిటీలను నియమిస్తూ కేంద్ర పార్టీ కార్యాలయం శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొవ్వూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు, చాగల్లు మండల పార్టీ అధ్యక్ష పదవులను బీసీ సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులకు కేటాయించారు. తాళ్లపూడి మండలం కమ్మ సామాజిక వర్గానికి, కొవ్వూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను నియమించారు. గతంలో నుంచి కొనసాగుతున్న కమిటీ అధ్యక్షులను రెండో విడత కొనసాగించారు. ఇతర కమిటీ సభ్యులందరినీ మార్పు చేశారు.

- కొవ్వూరు మండలం వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా సుంకర సత్యనారాయణను రెండోసారి నియమించారు.ఉపాధ్యక్షుడిగా గన్నమని రాజు, కోడూరి సత్తులు, ప్రధాన కార్యదర్శులుగా బొప్పన కృష్ణ, కామన రత్నాజీ, సీతా శివకృష్ణ, కార్యదర్శులుగా చావా దామోదరరావు, దాసరి సతీష్, దాసరి తులసీ, దున్నా రాంబాబు, పేరిచెర్ల సుబ్బారాజు, పాలిశెట్టి సత్యనారాయణ, కోశాధికారిగా పరిమి వెంకట్రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కొత్తపల్లి రవి, కోనా శ్రీనివాసు, అడ్డగర్ల రత్తయ్య, మారిన సూర్యచంద్రరావు, శ్రీరంగం సత్యప్రసాద్, సురకాసుల దొరబాబు, మండగడ్డ పోసియ్య, దేవన వెంకటకృష్ణ, మండంశెట్టి నాగేశ్వరరా వు, బత్తుల వెంకటేశ్వరరావు, సిద్దగాని నాగేశ్వరరావు, పాలగుడుల వీరవెంకట సత్యనారాయణ, డేగపాటి శ్రీనివాసరావు, మల్లిపూడి ప్రసాద రావు, అక్కాబత్తుల రాధాకృష్ణ, చింతపల్లి కిషోర్, వెంపాటి సురేష్‌ను నియమించారు.
- చాగల్లు మండల పార్టీ అధ్యక్షుడిగా రెండో విడత చెల్లింకుల దుర్గా మల్లేశ్వరరావు ఉపాధ్యక్షుడిగా గూడపాటి శ్రీమన్నారాయణ, ఇంటి వీర్రాజు, ప్రధాన కార్యదర్శులుగా జాలెం వెంకట్రావు, చెల్లె గంగాధర్, కుదపా రాంబాబు, కార్యదర్శులుగా గెడా శ్యామ్, తాతా శ్రీహరి, నూతంగి మురళి, ఉండవల్లి వెంకటేశ్వరరావు, ఎల్లే నాగేశ్వరరావు, కోశాధికారిగా వీరవల్లి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా లకంసాని రామకృష్ణ, చెల్లె ప్రసాద్, మద్దిపాటి శ్రీరామచంద్ర మూర్తి, తాళ్లూరి సత్యనారాయణ, మట్టా వెంకట్రావు, ఉండవల్లి శ్రీను, పొన్నాడ సింహాద్రి, గంగిశెట్టి వీరవెంకటరమణమూర్తి, ఎండీ బాషా నియమితులయ్యారు.
- తాళ్లపూడి మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిగా కాకర్ల వెంకటేశ్వరరావు రెండోసారి నియమితులయ్యారు.ఉపాధ్యక్షుడిగా కొలుకుల వీర వెంకట సత్యనారాయణ, తోట రామకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా మారిశెట్టి గణేష్, అయినపర్తి సందీప్, కార్యదర్శులుగా బండ్రెడ్డి సత్యనారాయణ, నరాలశెట్టి వీర వెంకట్రావు, పిట్టా తమ్మరావు, బందోలు దుర్గారావు, ఎలిపే రాజు, కోశాధికారిగా దుగ్గిరాల వీరవెంకటసత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా అనపర్తి సత్యనారాయణ, కొప్పాక గోపి, ఈర్లగడ్డ ఆకాష్, శీలబోయిన నాగరాజు, పల్లి శ్రీనివాస్, గనిశెట్టి బంగ్రాజు, కర్రి వెంకటేశ్వరరావు, గెద్ద చినబాబు, అందుగుల రవి, తిగిరిపల్లి సోమచంద్రం, తెలగంశెట్టి పోసియ్య, బుర్రా రమేష్, బత్తిన సూరిబాబు, పిట్టా రాజు, చామకుర్తి సత్యనారాయణ, గెడ్డం వెంకటేశ్వర రావు, బట్టు అంజిబాబును నియమించారు.
- కొవ్వూరు పట్టణ పార్టీ అధ్యక్షుడిగా రుత్తల భాస్కర రావు రెండోసారి నియమితులయ్యారు. ఉపాధ్యక్షుడిగా పత్తివాడ రామారావు, వర్రే నాగ మురళీకృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా వేము వెంకటరత్నం, మద్దిపట్ల దొరబాబు, ఇస్మాయిల్, కార్యదర్శులుగా అల్లు సత్యనారాయణ, మద్దూకూరి గణేష్, యర్రంశెట్టి బాలగంగాధర తిలక్, సూర్ల నరేష్, చిటికెల రామారావు, షరీఫ్‌ను నియమించారు. జాయింట్ సెక్రటరీలుగా మాసా ఆనంద్, నేతల వెంకటేష్, గంగాధర నాగేశ్వరరావు, సత్యవరపు చంద్రశేఖర్, బోడపాటి హనుమంతరావును నియమించారు. ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కంరంజి వెంకటేశ్వర రావు, సత్యవరపు గురునాథ్, నరమామిడి సతీష్, కాలేష్ నియమితులయ్యారు.

మండల కమిటీలో పలువురికి స్థానం

దేవరపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు గోపాలపురం నియోజకవర్గంలోని దేవరపల్లి, గోపాలపురం, నల్లజర్ల, ద్వారకాతిరుమల మండలాలకు వైఎస్సార్ సీపీ కమిటీను నియమించారు. ఈ మేరకు శనివారం పార్టీ కేంద్ర కార్యలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు.

దేవరపల్లి మండల కమిటీ

కూచిపూడి వీరవెంకటసత్యనారాయణ(అధ్యక్షుడు), ఉపాధ్యక్షులుగా కామిశెట్టి దుర్గారావు, సత్తి సాయిఈశ్వరరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా రాపాక ప్రభాకర రావు, సుంకర రాంబాబు, దోనెల్లి జానకీరాం, కార్యదర్శులుగా పిట్టా నాగరాజు, కొమ్మిరెడ్డి సత్యనారాయణ, బడితే పాపారావు, బట్టు రాజు, ఆండ్రు శ్రీహరి, నందిన ఛౌదరి నియమితులయ్యారు. కోశాధికారిగా సూరి శివచంద్రను నియమించారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కొండేపాటి శాంతకుమారి, తంగెళ్ల మునిస్వామి, ఉస్సే రవిబాబు, పోలుమాటి గోపి, కరుటూరి సోమరాజు, మట్టా సత్యనారాయణ, జువ్వల ఆనంద్, తమ్మిరెడ్డి నాగేశ్వరరావు, ఆరేపల్లి రాజ్యలక్ష్మి, సుంకవల్లి సత్యనాగదుర్గ, మల్లెన శ్రీనివాసరావు, బొల్లం రమేష్, నాకలపాటి రాధ, ఉండ్రాజవరపు వెంకటలక్ష్మి నియమితులయ్యారు.

ద్వారకాతిరుమల మండలం

ప్రతాపనేని శ్రీనివాస్ (అధ్యక్షుడు), ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి రాంబాబు, పుల్లా శ్రీను, ప్రధాన కార్యదర్శులుగా కనికెల్లి ఏసు, మునకాల పానకాలు, గంటా శేఖర్, కార్యదర్శులుగా పసుపులేటి సాయిబాబు, మొండి రాము, దొప్పసాని రాధాకృష్ణ, కొండేపూడి నాగేశ్వరరావు, దాసరి రాంబాబు, కోశాధికారిగా నల్లూరి వెంకటేష్ నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా తిరుగుపల్లి నర్సయ్య, రాచూరి పుల్లారావు, ఉద్దండం సురేష్, జుజ్జువరపు వెంకటేష్, మునుకొండ వెంకటరామారావు, గెడ్డం నాగరాజు, మోటూరు శ్రీనివాసరావు, దంపనబోయిన రమేష్, బెజవాడ నాగేశ్వరరావు, పెండ్యాల మహేష్, లక్కాబత్తుల ఇమ్మాన్యుల్, పెద్దాపు సతీష్ నియమితులయ్యారు.

గోపాలపురం మండలం

పోతిరెడ్డి నాగరాజు(అధ్యక్షుడు), ఉపాధ్యక్షులుగా బి. దుర్గారావు, జె. శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులుగా ఎస్. రఘురామిరెడ్డి, ఎ. శ్రీను, యు. పోశీకృష్ణ, కార్యదర్శులుగా డి.నాగేశ్వరరావు, ఎం. మోసారావు, సీహెచ్ రమేష్ బాబు, సీహెచ్ తాతారావు, సీహెచ్ శేఖర్, ఎం. నాగరాజు, కోశాధికారిగా బి. భవాని శేఖర్ నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగుఆ ఎ. విష్ణు, బి. సత్యనారాయణ, వై.కొండలరావు, బి.శివసాయికృష్ణ, వి. రామచంద్రం, సీహెచ్ వెంకటేశ్వరరావు, ఎ.వెంకటేష్, బి.సత్యనారాయణ, పి.రామేష్ బాబు, టి. రాజేష్‌ను నియమించారు.

నల్లజర్ల మండలం

గగ్గర జయచంద్ర శ్రీనివాస్(అధ్యక్షుడు), ఉపాధ్యక్షులుగా పఠి మురళీకృష్ణ, బుసి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శులుగా చిక్కం గంగరాజు, తంగెళ్ల రాంబాబు, నాయుడు శ్రీహరి, కార్యదర్శులుగా ముద్దాన రంగారావు, గుదే వెంకట్రావు, వసంతాడ ఇస్రాయెల్, కాసుకుర్తి తారకరామకృష్ణ, ఆది గోపాల రావు, కోమలి నాగేశ్వరరావు, కోశాధికారిగా కాలి సుబ్బారావు నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కొవ్వలి సు. జాతరావు, మునికల సాయిబాబు, మండపాటి సత్యనారాయణ, సూరిబోయిన ఆది నారాయణ, షేక్ మీరా సాహెబ్, కాకర్ల శ్రీను, గోతం గణేశ్వరరావు, గెడ్డం వెంకటేశ్వర రావు, తనింకి వెంకన్న, ఉమ్మణి సోమరాజును నియమించారు.

In the Court of the Principal District Judge at Jangoan
I.P.No. 1 of 2022 in I.A. No. 143/2024
Between :-
Vadlakonda Vinay Kumar ...Petitioner
V/s
Alladi Shiva Ramakrishna & Others ...Respondents
R-15 వల్ల అనిల్‌కుమార్, S/o. వెంకటేశ్వరరావు, వ: 27 సం॥, వృత్తి : ప్రైవేట్ ఉద్యోగం, R/o. H.No. 3-156, మల్కాపురం గ్రామం, చాగల్లు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా.
పైన తెలిపిన ఇన్సాల్వెన్సీ పిటీషనర్, రెస్పాండెంట్ నెం. 15 అయిన మీపై ఐ.పి. దావా పైన తెలిపిన కోర్టు వారి నందు దాఖలు పరిచినారు. ఇట్టి దావాలో మీ హాజరు కొరకు ది. 25-04-2024న వాయిదా ఉన్నది. మీరు [illegible] ది. 25-04-2024న ఉ॥ గం॥ 10-30 నిం॥లకు పైన తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని యెడల [illegible]
//కోర్టు వారి ఆనుమతితో//
సం/- బుర్రా సుధాకర్, న్యాయవాది
హన్మకొండ. సెల్: 9888204858.